

# మనం

## నల్లగొండ

### సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం | 13 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 7


## 18సంవత్సరాలు నిండిన వారందరూ ఓటు నమోదు చేసుకోవాలి

**– ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి**

**హుజూర్‌నగర్,సెప్టెంబర్13,మనంన్యూస్:** 18సంవత్సరాలు నిండిన యువతియువకులందరూ తప్పనిసరిగా ఓటుహక్కుకు నమోదు చేసుకోవాలని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో బుధవారం ఓటర్ల జాబితాలో మరణించిన వారిపేర్లను తొలిగించుట, కొత్త ఓటర్ల దరఖాస్తు స్వీకరణ, అడ్రస్ మారినవారి వివరాలు సేకరించి వారి పాత అడ్రస్‌లో ఓటు హక్కు తొలగించి ఉన్నచోటకు మార్చుట తదితర అంశాలపై బీఎల్‌వోలకు అవగాహణ కల్పించారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్ జాబితాతో మార్పులుచేర్పుల పై ప్రజలకు



అవగాహణ కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగార్జున్‌రెడ్డి, ఎలక్షన్ డిటి కమలాకర్, వివిధ పార్టీల నాయకులు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ 70 నుండి 80 అసెంబ్లీ సీట్లు గెలుస్తున్నాం, అధికారంలోకి వచ్చేది మేమే

**-మంత్రి కేటీఆర్ ఓ బచ్చాగాడు**

**-ఐటీ మంత్రి కాదు వాడు ఓ విదేశాంగ మంత్రి గా వ్యవహరిస్తు న్నాడు**

**- నెలకు 15 రోజులు విదేశాల్లో ఉండే కేటీఆర్ కు తెలంగాణ రాష్ట్ర ప్రజల అవసరం ఏం తెలుస్తుంది**

**- రాష్ట్ర ఉద్యమంలో కాంగ్రెస్ పాత్ర లేదంటావా కేటీఆర్ అనడం సరికాదు**

**- సోనియాగాంధీ దయవల్లే తెలంగాణ ఏర్పడింది కోమటిరెడ్డి**

**- బానిసత్వ పార్టీ టిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పార్టీ**

**- నల్లగొండ జిల్లా ఎస్ఎల్బిసి సొరంగ మార్గం ఎందుకు పూర్తి చేయడం లేదు**

**- మంత్రి జగదీశ్వర్ రెడ్డి పవర్ లేని ఓ పవర్ మంత్రి, అతని గురించి మాట్లాడే అవసరం లేదు**

**-ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు లేవు**

**- విలేకరుల సమావేశంలో ఎంపీ కోమటిరెడ్డి**



**నల్గొండ- సెప్టెంబర్ 13( మనం ప్రతినిధి ) :**
వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 70 నుంచి 80 సీట్లు గెలుస్తామని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎంఎన్ఆర్ గార్డెన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మాకు ఇప్పటికే లీడర్ల సంఖ్య ఎక్కువగా ఉన్నది, కొత్తవారికి అవకాశం అన్నారు.క్యారెక్టర్ లేని వారిని పార్టీలోకి ఆహ్వానించ లేవని అన్నారు.నల్గొండలో మెయిన్ రోడ్డు వేసినంత మాత్రాన అభివృద్ధి జరిగినట్టు ఎట్లా అవుతుందన్నారు.రేపటినుండి నల్లగొండలో ప్రచారం మొదలు పెడుతున్నామని,గతంలో కంటే ఎక్కువ ఓట్ల మెజార్టీతో ఉమ్మడి రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా నల్లగొండ లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది అన్నారు.సూర్యాపేట ఒట్టే జానయ్య పై పెట్టిన అక్రమ కేసులు మంత్రి జగదీశ్వర్ రెడ్డి పెట్టడం సరి కాదని అన్నారు. వట్టే జానయ్య ఉట్టి జానయ్య కాదు, గట్టి జానయ్య, జగదీశ్వర్ రెడ్డికి సినిమా చూపిస్తాడు అన్నారు.17న జరిగే సోనియా గాంధీ విజయభేరి సభకు భారీగా జన సమీకరణ చేస్తున్న మన్నారు.ప్రభుత్వ పథకాలలో స్థానిక లీడర్లకు కమిషన్ల గురించి హైకోర్టుకు వెళతా అన్నారు.ఒకటో తారీకు జీతాలు వేయలేని ప్రభుత్వం ప్రతిపక్షాలను విమర్శించే స్థాయి ఉందా, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అందరి సమస్యలు తీరుస్తాం అన్నారు.ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగులు, ఉద్యోగులు కాంగ్రెస్కు సపోర్టు ఇస్తాం అంటున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి, నల్గొండ జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జోకురి రమేష్, నర్సింగ్ బట్ల ఎంపీటీసీ జాకీర తాజుద్దీన్ పాల్గొన్నారు.

## బోధన సామాగ్రితో మెరుగైన విద్యాబోధనః కలెక్టర్



**సూర్యాపేట సెప్టెంబర్ 13 మనం ప్రతినిధిః** ప్రభుత్వ పాఠశాలలో టీచింగ్, లెర్నింగ్ మెటీరియల్ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన బోధన అందాలని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోధన అభ్యసన సామాగ్రి ప్రదర్శన కార్యాక్రమంలో పాల్గోనివ మాట్లాడుతూ... జిల్లాలోని సర్కార్ పాఠశాలలో సమర్థవంతమైన విద్యను అందించడం జరుగుతుందని, ప్రదర్శనలో 21 బోధన సామాగ్రిలో యాడ్‌క్రాఫ్ట్ ఏజెన్సీల ద్వారా 8 సామాగ్రిని ఎంపిక చేసిన వాటిని తయారు చేయించి జిల్లాలోని ఆంగ్లం, తెలుగు మీడియం ప్రభుత్వ పాఠశాలలకు అందించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. సృజన్మకతతో పాటు మేథోశక్తి ఎంతో పెరుగుతుందని తెలిపారు. సవమాగ్రిని తయారు చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ నెల 17న తెలంగాణ జాతీయ సమైఖ్యత దినోత్సవం రోజున మంత్రి జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా పంతుళ్లకు సన్మానంతో పాటు, నగదు బహుమతిని అందజేస్తామని చెప్పారు. అనంతరం ఉపాధ్యాయులు తయారు చేసిన బోధన సామాగ్రిని తిలకించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఈఓ సురేష్, డీఈఓ ఆశోక్, డిటిఓ శంకర్, రితిక అగర్వాల్, ప్రధానోపాధ్యాయులు, ఐసిడిఎస్ జ్యోతి పద్మ, తదితరులుపాల్గోన్నారు.

## గ్రామాల సౌభాగ్యమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**– ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**




**భువనగిరి, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** దేశానికి పల్లెలు పట్టుగొమ్మలని, గ్రామాల సౌభాగ్యమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2023 కార్యక్రమంలో భాగంగా జిల్లాలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన 15 గ్రామ పంచాయితీల సర్పంచులను, పంచాయితీ సెక్రటరీలను బుధవారం నాడు కలెక్టరేటులోని సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టరు టి.వినయ్ కృష్ణారెడ్డి, ప్రజాప్రతినిధులు సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్వమంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ స్వచ సర్వేక్షణ్ గ్రామిణ్ 2023 కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరచిన గ్రామపంచాయితీల సర్పంచ్ లు, పంచాయితీ సెక్రటరీలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయితీ బలోపేతానికి ఆర్థికంగా నిధులు అందిస్తూ ఇచ్చిన లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో సర్పంచ్లు, పంచాయితీ సెక్రటరీలు నెరవేరుస్తున్నారని, పట్టుదలతో గ్రామాల అభివృద్ధిని కాంక్షించి పనిచేస్తున్నారని అన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం ఎంతో ప్రోత్సహిస్తున్నదని, ఒకప్పుడు త్రాగేందుకు నీళ్లకు కష్టంగా వుండేదని, కరెంటు బిల్లులకు చాలా ఖర్చు అయ్యేదని, పంచాయితీలు భరించలేని స్థితిలో వుండేవని, సర్పంచులకు, అధికారులకు ఇబ్బందులు కలిగేవని, కానీ ఇప్పుడు మిషన్ భగీరథ ద్వారా ప్రతి గ్రామానికి మంచినీరు అందించడం జరుగుతున్నదని, వీధి దీపాల స్థానంలో ఎల్.ఇ.డి. బల్బులు వాడడం వలన కరెంట్ బిల్లులు తగ్గుముఖం పట్టాయని అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎంపిపిలకు, జడ్పిటిసిలకు, సర్పంచీలకు, ఎంపిటిసిలకు ప్రభుత్వ పథకాలు ఏమేమి అమలు జరుగుతున్నాయనే వాటిపై పూర్తి అవగాహన కలిగించాలని సూచించారు. గ్రామసీమల పారిశుద్య కార్యక్రమాలలో..

# ఘనంగా లాలూ నాయక్ జన్మదిన వేడుకలు

**– వెంకటేశ్వరనగర్(మాల్) పీపుల్స్ ఆస్పత్రి సౌజన్యంతో రోగులకు వైద్య శిబిరం – జన్మదిన వేడుకల సందర్భంగా ప్రజలకు అన్నదానం**

**చింతపల్లి సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** దేవరకొండ నియోజకవర్గ ఎస్టీ సెల్ నాయకులు కేతావత్ లాలు నాయక్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామ పంచాయతీలోని వెంకటేశ్వరనగర్ (మాల్)లో భాజపా నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ సమీపంలో పీపుల్స్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సౌజన్యంతో ప్రజలకు ఉచితంగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయి పంచిపెట్టారు. ఈ మేరకు లాలు నాయక్ మాట్లాడుతూ..... దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలందరికీ సకాలంలో చేరేందుకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో రాష్ట్రంలో ఎక్కడ చూసినా అవినీతి పేరుకపో ప్రజా సంక్షేమాన్ని దుర్వినియోగం పాల్పడుతూ రాచరిక పరిపాలన చేయడం సరికాదన్నారు. ప్రాజెక్టుల పనుల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా కేవలం అధికార బలంతో పనులు చేపట్టడం భావ్యం కాదన్నారు. దేశ సరిహద్దుల్లో శాంతి భద్రతల పరిరక్షణలో మోడీ ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తుందన్నారు . రానున్న ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసేందుకు ప్రజలందరూ సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు ఎగిరిశెట్టి అనిత శ్రీశైలం, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు దావా శ్రీనివాస్, భాజపా సీనియర్ నాయకులు ధరణి



పతి రమణారావు, కుక్కుడపు రామకృష్ణ, ముడిగ వెంకటేష్ యాదవ్, సందపట్ల రాజేష్ సాగర్, లక్ష్మణ్ సాగర్, పల్లపు శ్రీనివాస్, గోవింద్ రాజ్, కుంటల క్రాంతి కుమార్, బాల్ జంగయ్య, తిరుపతయ్య, ఆస్పత్రి నిర్వాహకులు వినోద్, ప్రముఖ వైద్యులు రాజేష్ కుమార్, ఆర్ఎంపీ వైద్యులు వెంకటయ్య, పాల్గొన్నారు.

# మాదాగౌని వెంకటేశ్వర్లు రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**మునుగోడు సెప్టెంబర్ 13(మనం న్యూస్) :** మునుగోడు మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మాధగౌని వెంకటేశ్వర్లు 3వ రోజు రిలే నిరాహార దీక్షకు కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలాన్ని రెవెన్యూ డివిజన్ ప్రకటించాలని మున్సిపాలిటీగా ప్రకటించాలని మౌలిక వసతులు కల్పించాలని వంద పడకల ఆసుపత్రి, ఇంటర్ డిగ్రీ ప్రభుత్వం కళాశాల ఏర్పాటు చేయాలని లేనియెడల ఉద్యమం చేస్తామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి భీమనపల్లి సైదులు, మండల అధ్యక్షుడు సూరిగి నరసింహ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ఆ ధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నక్క వెంకన్న యాదవ్, మేక ప్రదీప్ రెడ్డి,ముచ్చపోతుల శ్రీను, పులకర%శీ% హనుమంతు, కర్నాటి యాదయ్య, రాజా భాస్కర్, నాయకులూ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2023 జిల్లా పురస్కారాన్ని అందుకున్న సర్పంచ్ నగేష్



**ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** గ్రామ పంచాయతీల అభివృద్ధి పనులు, పారిశుధ్యం పని తీరు పై నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ – 2023 జాతీయ సర్వేలో యాదాద్రి భువనగిరి జిల్లాలో 15 గ్రామాలను ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎంపిక కాగా అందులో ఆత్మకూరు మండల కేంద్రం ఆత్మకూరు గ్రామ పంచాయతీ ఎంపిక కావడం జరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డి, డిఆర్డీవో నాగి రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణా రెడ్డి, డిఎల్పిఓ యాదగిరి, డీపీఓ సునంద ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, ఎంపిడిఓ యాదగిరి, ఎంపీఓ పద్మావతిల చేతుల మీదుగా జాతీయ స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 2023 ఉత్తమ గ్రామ పంచాయతీ జిల్లా పురస్కారాన్ని ఆత్మకూరు గ్రామ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ కు అందజేయడం జరిగింది. గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆనంద్ కుమార్, సర్పంచ్ నగేష్ కు సహకరించిన అధికారులకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# నాంపల్లి మండలంలో వైఎస్ఆర్ జగన్ దిష్టిబొమ్మ దహనం



**నాంపల్లి, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** నాంపల్లి మండలం లోని అంబేద్కర్ చౌరస్తా ఆధ్వర్యంలోతెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది చంద్రబాబు నాయుడు ని వెంటనే విడుదల చేయకపోతే రానున్న రోజులలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని భయాందోళనలకు గురైన జగన్మోహన్ రెడ్డి ఏ లాంటి సమాచారం లేకుండా అరెస్ట్ చేయడం సిగ్గుచేటని నాంపల్లి మండల పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం ఇకనైనా గమనించుకొని చంద్రబాబు నాయుడుని వెంటనే విడుదల చేయాలని తెలియజేస్తున్నాము. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షురాలు మోగుదాల పార్వతమ్మమండల ప్రధాన కార్యదర్శి మంగి మహేష్ఉపాధ్యక్షులు మేకల యాద గిరి తెలుగు యువత మండల అధ్యక్షులు దానబోయిన నరేష్నాంపల్లి టౌన్ ప్రెసిడెంట్ దానబోయిన వెంకటయ్య తెలియజేయడం జరిగింది

# గొల్ల కురుమలకు గొర్రెలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కుసూకుంట్లా ప్రభాకర్ రెడ్డి



**మునుగోడు సెప్టెంబర్ 13(మనం న్యూస్):** మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కుసూకుంట్లా ప్రభాకర్ రెడ్డి బుధవారం రోజున గుండ్లోరిగూడెం గ్రామానికి చెందిన గొల్ల కురుమల లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గొల్ల కురుమల అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు గౌరవ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ రైతులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, మండల అధ్యక్షుడు బండ పురుషోత్తం రెడ్డి, ఎంపీటీసీ ఈదా నిర్మల శరత్ బాబు, జూనియర్ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ పోలగౌని సైదులు, ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులూ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శాలివాహాన సంఘం గ్రామ అధ్యక్షులుగా తోట సైదులు ఎన్నిక

**వేములపల్లి సెప్టెంబర్ 13( మనం న్యూస్):** శాలివాహాన సంఘం గ్రామ కమిటీని మండల కేంద్రంలో బుధవారం ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా తోట సైదులు, ఉపాధ్యక్షుడిగా మల్లికంటి గణేష్ ప్రధాన కార్యదర్శిగా ధూపటి హరికృష్ణ ఎన్నికయ్యారు. మరికొందరితో కమిటిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాలివాహన సంఘం అభివృద్ధికి, వారి సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతమన్నారు .అందరి సహకారంతో గ్రామ కమిటీని ఎన్నుకున్నామని వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిట్టి మల్ల సైదులు, నిమ్మనగోటి శ్రీను, మల్లికంటి సంపత్, నిమ్మనగోటి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత వ్యాధి నివారణ టీకాల పంపిణీ

**గుండాల,** మండలంలోని రామవరం గ్రామంలో పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోజున 255 పశువులకు ఉచితంగా గాలి కుంట , ముద్దు చర్మవ్యాధి టీకాలతో పాటు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బబ్బూరి గాయత్రి ఎంపీటీసీ పొన్నగని మహేష్ మాట్లాడుతూ పశువులకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉంటూ సకాలంలో వ్యాధి నివారణ టీకాలు అందించాలని కోరారు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ ప్రత్యూష వి ఏ ప్రవీణ్ హెరిటేజ్ పాల సంఘం చైర్మన్ రామ్ రెడ్డి గోపాలమిత్రలు గోవింద్ కిష్టయ్య నరేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి నెట్ బాల్ క్రీడలో తృతీయ స్థానం సాధించిన విద్యార్థులు



**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 13 మనం న్యూస్ :** నాగార్జునసాగర్ సెయింట్ జోసఫ్ హై స్కూల్ రాష్ట్రస్థాయి నెట్ బాల్ క్రీడల్లో తృతీయ స్థానం సాధించిన సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థులు ఈనెల 9 10 11 తేదీలలో నిర్మల్ జిల్లాలో నిర్వహించినటువంటి 6వ తెలంగాణ సీనియర్ నెట్ బాల్ క్రీడలో నల్లగొండ జిల్లా జట్టుకు తృతీయ స్థానం దక్కింది వీరిని సెయింట్ జోసెఫ్ హై స్కూల్ హెచ్ఎం సిస్టర్ అన్నమ్మ , సుపీరియర్ సిస్టర్ బాల ట్రీజ సిస్టర్ క్లారా హనుమ కుమార్ అలాగే ఉమ్మడి నల్లగొండ జిల్లా నెట్బల్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు సెక్రటరీ కిరణ్ కుమార్ అభినందించారు

# స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడా ప్రారంభం



**త్రిపురారం, సెప్టెంబర్ 13 మనం న్యూస్:** గేమ్ ఆఫ్ ఫెడరేషన్లి త్రిపురారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల లో స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడా ప్రారంభించినలి హాజరైన నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి,స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాసరెడ్డి, దస్తగిరి, దామోదర్, సైదులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చరిత్రను వక్రీకరిస్తే ప్రజలు క్షమించరు

**– సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి** **– మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు**



**చింతపల్లి సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** నైజాం క్రూరత్వాన్ని, దొరల భూస్వాముల నిరంకుశత్వాన్ని, ఆగడాలని ఎదిరించిన పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను మతోన్మాదులు వక్రీకరించి, మతం రంగు పూయడం సిగ్గుమాలిన చర్యని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి విమర్శించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను, వీరుల త్యాగాలను నేటి తరానికి తెలియచేయాలని ఉద్దేశంతో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 11 నుండి 17 వరకు సిపిఐ జెండా ఆవిష్కరణలు, జాతాలు, అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించే కార్యక్రమాన్ని సిపిఐ చేపట్టిందన్నారు. చింతపల్లి మండల పరిధిలోని ఘడియ గౌరారం గ్రామంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే దివంగ నేత ఉజ్జిని నారాయణరావు స్మారక స్థూపానికి, వింజమూరు గ్రామంలో ఆరెకంటి రాములు, ఆరెకంటి మైసయ్య, యాచారం రామస్వామి స్మారక స్థూపాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావులు ముఖ్య అతితులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారా పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి, 3000 గ్రామాలను నిజం కబంధహస్తాల నుండి విడిపించడం జరిగిందన్నారు. ఈ పోరాటంలో భారత కమ్యూనిస్టు పార్టీ వీరులు నాలుగున్నర వేల మంది నెలకొరిగారన్నారు. రావి నారాయణరెడ్డి బద్దం ఎల్లారెడ్డి మక్దుం మోహినుద్దీన్ ఆధ్వర్యంలో సాగిన సాయుధ పోరాట చరిత్ర సువర్ణ అక్షరాలతో లిఖించదగిందన్నారు. నైజాం ప్రభువు ముస్లిం అయినప్పటికీ ఆయన కింద పనిచేసే దొరలు, పెత్తందారులు, భూస్వాములు, రజాకార్లు హిందువులే అన్నారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన ఈ పోరాటం మతానికి సంబంధం లేని విషయమన్నారు. మతోన్మాదులు తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ మతం రంగు పూలమటం వారి దుర్మార్గమైన చర్యకు నిదర్శనమన్నారు. తెలంగాణ విలీనత్వ దినం సెప్టెంబర్ 17న అధికారికంగా నిర్వహిస్తామన్న కేసీఆర్ మత చాందసవాదులకు తలొగ్గి తెలంగాణ విలీన వేడుకలను నిర్వహించడానికి నిరాకరిస్తున్నాడని ఆరోపించారు. నయా దోపిడి వ్యవస్థ అంతానికి, మతతత్వానికి వ్యతిరేకంగా, రాజకీయ పరిరక్షణకు, సామాజిక న్యాయ సాధనకు సమరశీల పోరాటాలు నిర్వహించాలన్నారు. అమరుల స్తూపాల వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి ఆశయ సాధన కోసం ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూమ్ బుచ్చిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు వెంకటరమణ, సిపిఐ చింతపల్లి, డిండి మండల కార్యదర్శులు పోలే వెంకటయ్య, కనకాచారి కానాపురం సర్పంచ్ విజయేందర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు సుదర్శన్ రెడ్డి, సీనియర్ నాయకులు యుగంధర్ రావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆరెకంటి రాధాకృష్ణ, ఏఐటియుసి నాయకులు వెంకటేశ్వర్లు, శేఖరాచారి ఏఐఎస్ఎఫ్ నాయకులు వినయ్, శ్రీకాంత్ మండల కమిటీ సభ్యులు నరసింహ, బుచ్చయ్య, వీరయ్య, శ్రీశైలం, రామకృష్ణ, శంకర్, లక్ష్మయ్య, పాప, సైదులు, వెంకటయ్య, జితేంద్ర, దశరథ, రాములు, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ నగర్ జీపీని ఆదర్శంగా తీసుకోవాలి..!



**మిర్యాలగూడ సెప్టెంబర్ 13 (మనం న్యూస్) :** నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం శ్రీనివాస నగర్ జీపీని ఇతర గ్రామ పంచాయితీల ప్రజా ప్రతినిధులు ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కర్ణన్, ఎమ్మెల్యేలు రమావత్ రవీందర్, చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్ రెడ్డి, జెడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2023 లో బాగంగా జిల్లా స్థాయి ఉత్తమ జీపీగా శ్రీనివాస్ నగర్ ఎన్నికైన విషయం తెలిసిందే. కాగా బుధవారం జిల్లా పరిషత్ లో గ్రామ సర్పంచ్ భోగవెల్లి వెంకట రమణ చౌదరి కి, గ్రామ కార్యదర్శి అనిత, ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి లకు ఎమ్మెల్యేలు, కలెక్టర్ ఉత్తమ జీపీ అవార్డును అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఇక్కడి జిపి కి వచ్చిన నిధులను గ్రామ సర్పంచ్ సద్వినియోగం చేసి ఆ పల్లెను అభివృద్ధికి చిరునామగా మార్చారని అభినందించారు. ప్రతి ఊరిలో క్లీన్ అండ్ గ్రీన్, మౌలిక వసతులు కల్పన ఇతర చర్యలు చేపట్టాలని సూచించారు.

## తెలంగాణ ఉద్యమకారులను గుర్తించండి ఆదుకోండి

**–తెలంగాణ ఉద్యమకారులు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కూనూరు సంజయ్ దాస్ గౌడ్.**
**– ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఉద్యమ నాయకులు**



**చిట్యాల, సెప్టెంబర్ 13(మనం న్యూస్ ):** తెలంగాణ ఉద్యమంలో పార్టీ సీనియర్ నాయకులను ఉద్యమకారులను ఇకనైనా గుర్తించి తగిన ప్రాధాన్యత ఇచ్చి ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుడు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కూనూరు అన్నారు. చిట్యాల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని బాల నరసింహ స్వామి దేవాలయ ప్రాంగణంలో తెలంగాణ ఉద్యమకారుడు జోగు అశోక్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సంజయ్ దాస్ గౌడ్ మాట్లాడుతూ దశాబ్ద కాలం నుండి తెలంగాణ ఉద్యమం కోసం, ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం కోసం ఎంతోమంది ఉద్యమకారులు పార్టీ సీనియర్లు త్యాగాలు చేశారని గుర్తు చేశారు. ఉద్యమంలో బడుగు బలహీన వర్గాలు దళితులు ఎక్కువమంది కార్యకర్తలు పాల్గొన్నారు నకిరేకల్ నియోజకవర్గంలో గుర్తింపు పొందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఉద్యమ కేసుల్లో జైలు జైలుకెళ్లారని, జైల్లోనే నిరాహార దీక్ష చేసిన చరిత్ర ఉందని ఆయన అన్నారు. పార్టీ కార్యక్రమాలకు గాని ప్రభుత్వ పథకాల కార్యక్రమాలకు గాని ఏ ఉద్యమకారులకు ఆహ్వానం అందడం లేదని ఇకనైనా ఆహ్వానించాలని ఆయన కోరారు. ఉద్యమకారులు పార్టీకి వెన్నుముక లాంటోలని ఎటువంటి స్వార్థం కల్మషం లేకుండా తెలంగాణ కోసం వాళ్ళ జీవితాన్ని ధారపోసి కష్టపడ్డారని ఆ కష్టాన్ని ఇకనైనా గుర్తించాలని కోరారు. కేసీఆర్ రాష్ట్ర మంత్రి జగదీష్ రెడ్డి నకరికల్లు నియోజకవర్గం లోని ఉద్యమకారులను పిలిపించుకొని వారి బాగోవులను మాట్లాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. త్వరలో మంత్రి జగదీష్ రెడ్డిని కలిసి ఉద్యమకారులు ఎదుర్కొంటున్న సమస్యల మీద పార్టీలో జరుగుతున్న పరిణామాల మీద ఫిర్యాదు చేస్తా%శీ% అన్నారు. ఉద్యమకారుల విషయంలో స్థానిక ఎమ్మెల్యేకు తప్పుడు సమాచారం ఇస్తూ ఉద్యమకారులను పార్టీ కార్యక్రమాల్లో ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనకుండా చేస్తున్న వారిపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం విషయంలో పార్టీ గాని, మంత్రి జగదీశ్ రెడ్డి గానీ ఎంతో చేశారని ఆయన వ్యక్తిగత స్వార్థం కోసం పార్టీ విడుతున్నారు కానీ ఆయన వెంట తెలంగాణ ఉద్యమకారులు ఎవరు పోరని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మంత్రి జగదీశ్ రెడ్డి నాయకత్వంలో నకిరేకల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలిపించడం కోసం అహర్నిశలు కృషి చేస్తారని అంతకు ముందు ఉద్యమకారులను పిలిచి వాళ్లకు జరుగుతున్న అన్యాయం గురించి గానీ వారికి జరుగుతున్న అవమానాల గురించి గానీ మాట్లాడితే బాగుంటు ందని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు నరసింహారెడ్డి,కొల్లోజు శ్రీనివాస్, గోపగొని నరసింహ గౌడ్, కూనూరు శంకర్ గౌడ్, ఓర్సు వెంకటేశ్వర్లు, వెల్దుర్తి రాజు, గుంటూజు శ్రవణ్ చారి, బింగిలింగస్వామి, పాల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మకు పాల్గొన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**నాంపల్లి, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** నాంపల్లి మండలంలోని రామచంద్రారెడ్డి దశదినకర్మకు హాజరైన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాంపల్లి మండలంలోని ఒంటెట్టి గూడెం గ్రామంలో కొద్ది రోజుల క్రితం రామచంద్ర రెడ్డి మరణించారు బుధవారం అతని దశదినకర్మకు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరయ్యారు సామ వెంకట్ రెడ్డి తమ్ముడు సామ రామచంద్ర రెడ్డి మరణించిన కారణంగా దశదిన కర్మకు కార్యక్రమానికి నివాళులు తెలిపారు కార్యక్రమంలో పాల్గొన్నవారు పార్టీ నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు తరదితితలు పాల్గొన్నారు

## ప్రెస్ క్లబ్ నూతన మండల కమిటీ ఎన్నిక



**ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** టీయూడబ్ల్యూజే హెచ్ 143 అనుబంధ యూనియన్ మండల నూతన ప్రెస్ క్లబ్ బుధవారం మండల కేంద్రంలోని జెఏఎస్ గార్డెన్లో యూనియన్ మండల అధ్యక్షుడు ఎలిమినేటి నగేష్, జిల్లా నాయకులు రేగోటి పాండురంగం అధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా పెండం సత్యపాల్, ప్రధాన కార్యదర్శిగా మల్లం నవీన్ గౌడ్ , గౌరవ అధ్యక్షులుగా లోడి భాస్కర్, మచ్చ రమేష్, ఉపాధ్యక్షులుగా దండు ప్రసన్న, తవిటి అరుణ, సహాయ కార్యదర్శులుగా గుర్ర మల్లేష్, మేడి శ్రీనివాస్, కోశాధికారి కాడిగల వెంకటేష్, కార్యవర్గ సభ్యులుగా చెరుకు మల్లేష్, గాడిపెల్లి ఉదయ్ కుమార్, గడ్డం సతీష్, గడ్డం నాగరాజు, రాచమల్ల రాజు, మేడి స్వామి, షేక్ అజీజ్, పెండెం పురుషోత్తం, యాట ప్రవీణ్, నోముల రవీందర్ రెడ్డి, గుర్రం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం



**మునుగోడు సెప్టెంబర్ 13(మనం న్యూస్):** మండల కేంద్రంలోని పలివెల గ్రామంలో జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వారోత్సవాలు భాగంగా బుధవారం రోజున సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం జెండా ఎగరవేసి అమరులైన నాయకులకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాటం చరిత్ర వక్రీకరణ చేస్తున్న భూమికోసం భుక్తి తెలంగాణ విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని బిజెపి చరిత్రను వక్రీకరణ చెయ్యడాన్ని తిప్పి కొట్టాలని అన్నారు. సాయిధరైతంగా పోరాటమే తెలంగాణ సమాజాన్ని మార్చిందని కమ్యూనిస్టులు రక్తతర్పణం చేసి లక్షలాది ఎకరాల భూమి పంపిణీ చేసిన చరిత్ర సజీవ సాక్ష్యము కాని ఇవాళ ఈ పోరాటాన్ని హిందూ ముస్లింల పోరాటకు చిత్రీకరణ చేసి బిజెపి కుట్ర పన్నుతున్నదని అన్నారు. బీఆర్ఎస్ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో అధికారికంగా నిర్వహిస్తామని మాట తప్పి ఇవాళ సమైక్యం పేరుతో నిర్వహించడం తెలంగాణ సమాజాన్ని మోసం చేయడమే ఈ పోరాటం పలివెల గడ్డకు ప్రత్యేకమైన స్థానం ఉన్నది సాయిధ పోరాటంలో అమరులైన స్మరిస్తూ ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యం రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు రామచంద్రం, పి వెంకటేశ్వర్లు, సురీగీ చలపతి, చాపల శీను, మాజీ జెడ్పిటిసి లింగయ్య, శాఖ కార్యదర్శి కృష్ణయ్య, మాజీ ఎంపీపీ మాధగొని సాయిలు, మాధగోని సత్తెమ్మ, ఎం మల్లయ్య, దశరథ, మారయ్య, గోల్కొండ మల్లేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 17న జాతీయ సమైక్యతా దినోత్సవం

- జెమిలి ఎన్నికలతో కేంద్రం కుట్రలు
- మతిస్థిమితం లేని వ్యక్తి కోమటిరెడ్డి
- ఎన్నికలు ఎప్పుడు వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాలి
- శాసన మండల చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి



**నల్గొండ- సెప్టెంబర్ 13 (మనం ప్రతినిధి ) :** ఈనెల 17న జరిగే జాతీయ సమైక్యతా దినోత్సవాల్లో ప్రజలు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని శాసన మండల చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తోంది. షెడ్యూల్ ప్రకారం ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు నిర్వహించాలి. కానీ జమిలి ఎన్నికలు,మినీ జమిలి ఎన్నికల పేరుతో అన్ని పార్టీలను ,ప్రజలందరినీ గందరగోళానికి గురిచేస్తుందన్నారు.రాష్ట్ర భవిష్యత్ కోసం తెలంగాణ ప్రజలు కేసీఆర్ ని మళ్ళీ ముఖ్యమంత్రిని చేయాలి.ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అధికార పార్టీని గెలిపించాలన్నారు.కాంగ్రెస్ పార్టీలో ప్రియారిటీ లేదని పరేషాన్ లో ఉన్న నేతలు కేసీఆర్ ,కేటీఆర్ పైన , అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు.మతిస్థిమితం ,స్థిరత్వం లేని వ్యక్తి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి . ఆయన ఎప్పుడూ ఏం మాట్లాడుతారో ఆయనకే తెలియదన్నారు.బి ఆర్ యస్ పార్టీలో తెలంగాణ వ్యతిరేకులు ఉన్నారని అంటున్న కోమటి రెడ్డి తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన వైయస్ షర్మిళ ను ఎందుకు కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు.తెలంగాణ ఉద్యమానికి బద్ధ వ్యతిరేకులు, రాష్ట్రం ఏర్పాటును వ్యతిరేకించిన వారు ,ఎందరో ఆత్మబలిదానాలకు కారకులు నేటికి కాంగ్రెస్ పార్టీలోని కొనసాగుతున్నారని తెలిపారు.కేటీఆర్ పైన ఆరోపణలు చేసే స్థాయి తెలంగాణ కాంగ్రెస్ నేతలకు లేదు. కేటీఆర్ గొప్పగా చదువుకున్న వ్యక్తి . కేటీఆర్ సమర్ధవంతమైన నాయకుడు. ఆయనకు అప్పగించిన శాఖల్లో గొప్పగా పని చేసి ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నారు. కేటీఆర్ కృషి వల్ల హైదరాబాద్ మహా నగరంలో ఎం. ఐ. ఎం. పార్టీ ఏడు సీట్లు, తప్ప అన్నీ స్థానాల్లో బి ఆర్ యస్ పార్టీనే గెలవబోతుందన్నారు.మళ్ళీ బి ఆర్ యస్ పార్టీనే అధికారంలోకి వస్తోంది. సుస్థిరమైన బి ఆర్ యస్ ప్రభుత్వం ఏర్పాడుతోందనిఆశాభావం వ్యక్తం చేశారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ను ఘనంగా సన్మానించిన :ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**అనంతగిరి సెప్టెంబర్ 13 (మనం న్యూస్) :** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శాంతినగర్ గెజిటెడ్ హెడ్మాస్టర్ పందిరి సుజాతను కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఘనంగా సన్మానించారు బుధవారం అనంతగిరి మండలం శాంతినగర్ జిల్లా పరిషత్ హై స్కూల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి సుజాత జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సందర్భంగా ఉపాధ్యాయులు గ్రామస్తులు ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన అవార్డు గ్రహీతను అభినందించి మాట్లాడుతూ నిబద్ధతతో పని చేసిన ఉద్యోగులకు ప్రభుత్వం తప్పక గుర్తిస్తుందని అవార్డులు బాధ్యతలను పెంచుతాయని గతంలో కంటే మరింత నిబద్ధతతో క్రమశిక్షణతో అంకితభావంతో పనిచేయాలని కోరారు బంగారు తెలంగాణ సాధనలో ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలన్నారు ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ ప్రభుత్వ ఉపాధ్యాయులపై ఆధారపడి ఉందన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు సర్పంచ్ బద్దం కృష్ణారెడ్డి మాజీ ఎంపీటీసీ అఫ్జల్ నాయకులు బద్దం భద్ర రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు విద్యా కమిటీ చైర్మన్ సభ్యులు పాల్గొన్నారు.

## డాక్యుమెంట్స్ పోయినవి

### దొరికిన వారు ఇవ్వగలరు

**చింతపల్లి సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వర నగర్ (మాల్) పట్టణానికి చెందిన నీలా శివకుమార్ తండ్రి బుచ్చంకయ్య 32536/2019 గల ఒరిజినల్ ప్లాట్ డాక్యుమెంట్స్ , దీనికి సంబంధించి లింక్ డాక్యుమెంట్స్ తేదీ:31-08-2023 రోజున బైక్ పై వెళ్తుండగా రంగారెడ్డి జిల్లా గున్గల్ సమీపంలో జారి కింద పడిపోయాయి. దయచేసి దొరికిన వారు ఈ క్రింది నెంబర్ కు సంప్రదించగలరు : 9908809906 9440757535

# అంగన్వాడీ టీచర్ల నిరుద్యోగ నిరవధిక సమ్మె



**చిట్యాల,**

**సెప్టెంబర్13(మనం న్యూస్:)** నార్కట్ పల్లి పట్టణంలో బుధవారం నాడు అంగన్వాడీల నిరుద్యోగ నిరవధిక సమ్మె మూడవరోజు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సిఐటియు,ఏఐటియుసి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం యూనియన్ సభ్యులు మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగాలను పర్మనెంట్ చేయాలి, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి,పెన్షన్ ఇఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలి,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారము గ్రాడ్యుటీ చెల్లించాలి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు 10 లక్షల హెల్పర్లకు 5లక్షలు చెల్లించాలి,వేతనంలో సగం పెన్షన్ నిర్ణయించాలి,60 సం దాటిన అంగన్వాడీ ఉద్యోగులకు వాలంటరీ రిటైర్మెంట్ కోరితే బెనిఫిట్స్ కల్పించాలి,ప్రమాద బీమా సౌకర్యం 5 లక్షల చెల్లించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ లక్ష్మీ, డి విజయ,వి లక్ష్మి, ఉమామహేశ్వరి,ఎస్ విజయలక్ష్మి, ఎం సునీత,ఎం సబిత, జే కవిత తదితరులు పాల్గొన్నారు.

## కంచర్ల శ్రీనివాస్ రెడ్డి ని సన్మానించి మెమెంటో అందజేసిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య




**చిట్యాల, సెప్టెంబర్ 13 (మనం న్యూస్ ):** జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జడ్పి సర్వ సభ్య సమావేశంలో పాల్గొని చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామా పంచాయతీ కి స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు వచ్చినందుకు సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్ రెడ్డి ని సన్మానించి మెమెంటో అందజేసిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య.ఈ కార్యాలయంలో నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్, జిల్లా కలెక్టర్ కర్ణన్, చిట్యాల జడ్పీటీసీ సుంకరి ధనమ్మ యాదగిరి, ఎంపీటీసీ పెద్దగోని సత్యం తదితరులు ఉన్నారు

## ఆయుష్మాన్ భవ సేవలు ప్రజలందరూ ఉపయోగించుకోవాలి



**భువనగిరి, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో వర్చువల్ పద్దతిలో బుధవారం భారత రాష్ట్రపతి దౌపది ముర్ము ప్రారంభించడం జరిగింది.
ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో నివసించే అట్టడుగు వర్గాల ప్రజలకు ఆరోగ్య సేవలను ఒకే వేదిక ద్వారా అందించడం. ఈ సందర్భంగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో నివసించే ప్రజలందరూ సేవలు ఉపయోగించుకోవాలని, ప్రభుత్వం అనేక పథకాలను ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుటకు ప్రవేశపెట్టిందని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె మల్లిఖార్జునరావు మాట్లాడుతూ సెప్టెంబరు 17 నుండి అక్టోబరు 2 వరకు ఆయుష్మాన్ భవ కార్యక్రమం కొనసాగుతుందని, ఇందులో భాగంగా ఆయుష్మాన్ కార్డు అందచేయడం, ఆయుష్మాన్ మేళాలు నిర్వహించడం, ఆయుష్మాన్ సభలు నిర్వహించడం జరుగుతుందని, ముఖ్యంగా అభయ ఐడిలు ఇవ్వడం, ఇమ్మ్యునైజేషన్, టిబి వ్యాధులను గుర్తించడం, చికిత్స అందించడం, ప్రజలందరికి బీపి, షుగర్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. నిక్షయ మిత్ర కార్యక్రమంలో ఎన్.జీ.ఓ లు ప్రయివేటు ఆర్గనైజేషన్లు, గ్రామ స్థాయి సంస్థలను ఉపయోగించుకోవాలని అన్నారు. టిబి పేషెంట్లకు పోషణ, చికిత్సలో సహకారం అందించిన ఆరోగ్య కార్యకర్తలకు అవార్డులు అందించడం జరిగింది. కార్యక్రమంలో అందరూ అవయవ దానం చేయాలని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలువుల అమరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, జిల్లా ఆసుపత్రి సూపరింబటెండెంట్ డాక్టర్ చిన్నా నాయక్, డిఎల్బీ, డిప్యూటీ డిఎంహెచ్ డాక్టర్ పాపారావు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుమన్ కళ్యాణ్, ఎన్.సి.డి. పిఓ డాక్టర్ పి.వినోద్, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ గ్రామ పంచాయతీ గా అడవిదేవులపల్లి

### -శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందజేత




**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 13, (మనం న్యూస్ ):** స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ లో భాగముగా నల్గొండ జిల్లా అడవిదేవులపల్లి గ్రామ పంచాయితీ కి జిల్లా ఉత్తమ గ్రామ పంచాయితీగా అవార్డ్ దక్కింది .బుధవారం జిల్లా పరిషత్, నల్లగొండ సర్వ సభ్య సమమావేశం కేంద్రం న%శీ%దు నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కర్ణన్ , జడ్పీ చైర్మన్, జడ్పీ సీఈఓ ల చేతుల మీదుగా అవార్డునుగ్రామ సర్పంచ్ కొత్త మర్రెడ్డి అందుకున్నారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి వాసుదేవ రెడ్డి,గ్రామ సర్పంచ్ కొత్త మర్రెడ్డి లను శాలువాలతో ఘనంగా సన్మానం చేసి, ప్రశంశాపాత్రలను అందజేశారు. అనంతరం సర్పంచ్ మర్రెడ్డి మాట్లాడుతూ మన గ్రామాన్ని ఉత్తమ గ్రామంగా ఎంపిక చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రనాయక్,ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్,జడ్పిటిసి కుర్ర సేవ్య ,ఉపసర్పంచ్ కేశబోయిన కొండలు, మిర్యాలగూడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి వెంకటేశ్వర్లు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గుండా సీతారామయ్య, పంచాయితి కార్యదర్శి కత్తి వాసుదేవ రెడ్డి, ఎంపిడిఓ యం. డి షరీఫ్ %వీూ% జే .లలిత సుబ్బారెడ్డి కంప్యూటర్ ఆపరేటర్ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాలు, పెరటి తోటల పెంపకాలపై అవగాహన



**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 13, (మనం న్యూస్ ):** ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చిరుధాన్యాలు మరియు పెరటి తోట పెంపకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.పోషణ అభినయ్ కార్యక్రమం లో భాగంగా బుధవారం అడవిదేవులపల్లి మండలంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి మాట్లాడు తూ చిరుధాన్యాలు ఆహారంగా తీసుకోవడం వలన మానవ శరీరనిర్మాణానికి తోడ్పడే శక్తి ఖనిజాలు విటమిన్లు ప్రోటీన్స్ పుష్కలంగా లభిస్తాయని అన్నారు.కావున చిరుధాన్యాలను, మొలకలను జావగాను, రొట్టెలుగాను ఆహారంగా తీసుకోవాలని సూచించారు.అలాగే ఆకుకూరలు కూరగాయలు ఇంటి ఆవరణంలో పెరటి తోటలుగా పెంచుకొని సేంద్రియ ఎరువులతో పండించి తీసుకోవడం వలన అనారోగ్యాలకు గురికాకుండా ఆరోగ్యవంతులుగా ఉంటారని వివరించారు.అనంతరం మండల వైద్యాధికారి ఉపేందర్ మాట్లాడుతూ గర్భిణీ బాలింతలు అలాగే పిల్లలకు ప్రతిరోజు ఆకుకూరలు కూరగాయలు పండ్లు వీటితోపాటు చిరుధాన్యాలను ఆహారంగా ఇవ్వాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఏఎన్ఎం లు, ఆశా వర్కర్స్,గర్భిణీలు, బాలింతలు మరియు అంగన్వాడీ టీచర్స్ నారాయణమ్మ,శోభ, రమాదేవి, మణెమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# నాగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గరుడ యూత్ కు భారీ విగ్రహం

## – భారీగా స్వాగతం పలికిన పట్టణ ప్రజలు



**నల్గొండ సెప్టెంబర్ 13 (మనం న్యూస్ ) :** ప్రతిష్టాత్మకంగా జరుపుకునే గణపతి నవరాత్రి ఉత్సవాలకు నాగం ఫౌండేషన్ సౌజన్యంతో టీం గరుడ మన్యంచల్క యూత్ కి భారీ విగ్రహాన్ని బిజెపి నాయకులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి బహుకరించారు. సుమారు రూ. 1.86లక్షల వ్యయాన్ని వెచ్చించి విగ్రహాన్ని అందజేశారు. భారీ ర్యాలీతో వినాయక విగ్రహానికి నల్గొండ పట్టణ ప్రజలు స్థానిక వీటి కాలనీ నుంచి మాన్యం చల్క వరకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఘనంగా స్వాగతం పలికారు.. అనంతరం వార్డు కు తరలించారు. కార్యక్రమంలో బీజేపీ జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, తిరందాసు కనకయ్య, బోగరి అనిల్, పల్లె ప్రకాష్, పోతేపాక లింగస్వామి, పిన్నింటి నరేందర్ రెడ్డి, గుండ్లపల్లి శాంతి స్వరూప్, నాయకులు, యూత్ సభ్యులు కత్తుల యశ్వంతుమార్, బబ్లు, మనోజ్, చంటి, మణి, సాయి, మహి, సిద్ధు, నితిన్, లక్ష్మణ్, భాను, గణేష్, అరుణ్ పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత

**చిట్యాల, సెప్టెంబర్ 13( మనం న్యూస్):** చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామలో పచ్చురాల బొట్టు తండాకు చెందిన ధరావత్ వెంకటేష్ అనే వ్యక్తి పిట్టంపల్లి గ్రామ శివారులో వ్యవసాయభూమి లో ఒక రూమ్ ను కిరాయికి తీసుకొని ప్రజల నుండి పిడిఎస్ బియ్యం కొనుగోలు చేసి ఆ రూమ్ లో నిలువ చేయడం జరిగింది. నమ్మదగిన సమాచారం ప్రకారం చిట్యాల పోలీస్ సిబ్బంది ఆ వ్యవసాయ భూమి దగ్గరికి వెళ్లి చూడగా నిలువ ఉంచిన పిడిఎస్ బియ్యంను%ూ 08ఖా% 5635 అని నెంబర్ గల మహేంద్ర వాహనంలో 20 బ్యాగుల బియ్యాన్ని సుమారు పది క్వింటాలు లోడు చేస్తుండగా పోలీసులు వెళ్లి పట్టుకోవడం జరిగింది లోడ్ చేసినటువంటి వ్యక్తులు గూగులోతు రూప్ సింగ్ గూగులోతు బుజ్జి ధరావత్ వెంకటేష్, వెంకటేష్ అనే నలుగురిని స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఇరుగు రవికుమార్ తెలిపారు.

# యస్ సి కాలనీలో ఘనంగా ముత్యాలమ్మ బోనాలు



**చండూరు– సెప్టెంబర్ 13( మనం న్యూస్ ):** చండూరు మున్సిపల్ కేంద్రంలో అంబేద్కర్ నగర్ కి చెందిన యస్ సి కాలనీవాసులు ఘనంగా బోనాలు ఎత్తుకుని ముత్యాలమ్మ తల్లికి సమర్పించారు. యాటపోతులు సిగాలతో డప్పులమోతలతో అంగరంగవైభవంగా నైవేద్యాలు సమర్పించి అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కౌన్సిలర్ అన్నెపర్తి శేఖర్, బీపంగి ఆశయ్య, తుమ్మల ముత్తయ్య, బుషిపాక కృష్ణయ్య, దుబ్బ శ్రీను, తీగల అశోక్, సుదర్శన్, బుషిపాక భాస్కర్, నల్లగంటి రమేష్, అన్నెపర్తి యాదగిరి, ఇరిగి ప్రసాద్, నల్లగంటి సత్యం, శంకర్, బుషిపాక ముత్తయ్య, సురేష్, వాసు, దుబ్బ వెంకన్న, అన్నెపర్తి ధనయ్య, వెంకటేష్, కర్ణాకర్, సైదులు, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన రాష్ట్ర నాయకులు యూసుఫ్ గారు త్వరగా కోలుకోవాలని వాడపల్లి శివాలయం లో పూజలు



**దామరచర్ల సెప్టెంబర్ 13 ( మనం న్యూస్ ) :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ మహానగరంలోని సోమాజిగూడ యశోద హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ పార్టీ రాష్ట్ర నాయకులు మహమ్మద్ యూసుఫ్ అన్న గారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ సంపూర్ణ ఆరోగ్యంగా ప్రజాక్షేత్రంలోకి రావాలని ఈరోజు వాడపల్లి గ్రామంలోని ప్రసిద్ధి గాంచిన పవిత్ర పుణ్య క్షేత్రమైన శ్రీ మీనాక్షి అగస్త్యేశ్వర స్వామి వారి శివాలయంలో మరియు లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించిన పార్టీ నాయకులు యూసుఫ్ అన్న గారి అభిమానులు ఈకార్యక్రమంలో వాడపల్లి ఎంపిటిసి కామేపల్లి అనంతలక్ష్మీ, నన్నేబోయిన గిరిగౌడ్, మారేళ్ళ రాంరెడ్డి, దామరచర్ల మాజీ ఉప సర్పంచ్ ఘనపురపు కృష్ణయ్య, బంటు రాము గౌడ్, మండల యువజన విభాగం అధ్యక్షులు బైరం గోపి, మండల ముస్లిం మైనారిటీ నాయకులు పార్టీ యువజన విభాగం గ్రామ అధ్యక్షులు రఫీభాయ్, పరంగి సురేష్, గద్దల సత్యం, కొండారపు మహేష్, వాడపల్లి గ్రామ నాయకులు పాల్గొన్నారు

# జిల్లా ఉత్తమ గ్రామపంచాయతీ గా మునుగోడు



**మునుగోడు సెప్టెంబర్ 13(మనం న్యూస్):** మునుగోడు మండలంలోని గ్రామపంచాయతీకి స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ జిల్లా ఉత్తమ అవార్డు లభించింది మండలంలోని గ్రామపంచాయతీలు చేస్తున్నటువంటి పలు కార్యక్రమాలకు బుధవారం రోజున జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, బండ నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ జడ్పిటిసి నారబోయిన స్వరూపరాణి ఎంపిపి కర్నాటి స్వామి యాదవ్ చేతుల మీదుగా అవార్డులు ప్రశంస పత్రాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు, జక్కల శ్రీను, ఏపీవో సుమలత, పంచాయతీ కార్యదర్శి మురళిమోహన్, ఎంపీడీవో అర్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో భార్యాభర్తల మృతి





**వలిగొండ, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** విద్యుత్ షాక్కు గురై భార్యాభర్తలు మృతి చెందిన సంఘటన బుధవారం వలిగొండ మండలం నాగారం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బండ అంజయ్య (50) బండ జంగమ్మ (45) ఇరువురు భార్యాభర్తలు కలిసి సాయంత్రం 6:30 సమయంలో తమ వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి మిషన్తో పొలంలో గడ్డి కోస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్ తగిలి అంజయ్య అక్కడే ప్రాణాలు వదిలాడు. భర్తను కాపాడబోయిన భార్య జంగమ్మ కూడా షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ పెండ్యాల ప్రభాకర్ పోస్టుమార్టం కొరకు రామన్నపేట ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చెరువులో చేపలవేటకు వెళ్లి వ్యక్తి మృతి



**వేములపల్లి సెప్టెంబర్ 13( మనం న్యూస్):** చెరువులో చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని ఆమనగల్ గ్రామ పంచాయతీ పరిధిలో ని రావు వారి గూడెంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆమనగల్ గ్రామపంచాయతీ పరిధిలోని రావు వారి గూడెం గ్రామానికి చెందిన పేర బోయిన నాగరాజు (25)మంగళవారం చేపల వేటకు వెళ్లాడు .వల కాళ్ళకు చుట్టుకోవడంతో చెరువులో శవమైతేలాడు. బుధవారం చెరువులో తేలడంతో చెరువు కాపలాదారులు గమనించి పోలీసులకు తెలియజేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై విజయ్ కుమార్ మృతదేహాన్ని వెలికి తీసి మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ కి తరలించారు. మృతుని తండ్రి వెంకటేశంఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో 1795 పెండింగ్ కేసుల పరిష్కారం

## ...పోలీస్ పని విభాగాల (ఫంక్షన్ వర్టికల్) నిర్వహణలో జిల్లా పోలీస్ ప్రథమ స్థానం

**సూర్యాపేట, సెప్టెంబర్13(మనం న్యూస్):** జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 17935 కేసులను పరిష్కారించామని జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు. బుధవారం పోలీస్ అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్ కార్యక్రమంకు ముందు పదిహేను రోజులుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కేసులను గుర్తించి విభజించి, ఖచ్చితమైన ప్రణాళికతో పెద్ద మొత్తంలో కేసులను పరిష్కరించాలన్నారు. పోలీస్ విభాగాల నిర్వహణలో మరోసారి ప్రతిభ చూపిన సూర్యాపేట జిల్లా పోలీస్‌లను డీజీపీ అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న పోలీసు పనికి బాగాలు ఫంక్షనల్ వర్టికల్స్ నందు



జిల్లా పోలీస్‌శాఖ 9పని విభాగాలలలో రాష్ట్రంలో కష్టపత్రి విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. డీసీఆర్‌బీ డీఎస్పీ రవికి డీజీపీకార్యాలయం నుండి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈసమావేశంలో అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, డీఎస్పీలు నాగభూషణం, ప్రకాష్, రవి, శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రాజేష్, మహేష్, నాగార్జున, సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌లు శివశంకర్, రామలింగారెడ్డి, వీరరాఘవులు, రాజశేఖర్, రామకృష్ణారెడ్డి, అశోక్, బ్రహ్మ మురారి, రాము, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం



**హుజూర్‌నగర్,సెప్టెంబర్13, మనంన్యూస్:** పట్టణంలోని ఓ ఆసుపత్రిలో మహిళకు ఓ పాజిటీవ్ రక్తం అత్యవసరం కాగా బుధవారం జనచైతన్య ట్రస్ట్ నిర్వహకులు వంశీ, పారా సాయి, శివశంకర్‌లకు తెలుపగా తక్షణమే స్పందిచి బ్లడ్‌డోనర్ దగ్గుపాటి రమేష్‌తో మాట్లాడి హస్పిటల్ వద్దకు వెళ్ళి ఓ పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది. జనచైతన్య ట్రస్ట్ తరుపున రక్తదానం చేయడం పట్ల ట్రస్ట్ సభ్యులు రమేష్‌ను అభినందించారు. ఈ సందర్భంగా జనచైతన్య ట్రస్ట్ నిర్వహకులు పినపారాళ్ళ వంశీ, సాయి, శివశంకర్‌లు వమాట్లాడుతూ... రక్తదానం ప్రాణదానంతో సమానామని, ప్రతివ్యక్తి సంవత్సరానికి 3సార్లు రక్తదానం చేయవచ్చు అన్నారు. రక్తం అవసరం ఉన్న వారికి జనచైతన్య బ్లడ్ డోనేషన్ టీం అన్ని వేళల అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరూ రక్తందానం చేయాలని కోరారు.

# కేసీఆర్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి



**తిరుమలగిరి, సెప్టెంబర్13(మనం న్యూస్):** రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని భాజాపా జిల్లా అధ్యక్షులు బొబ్బ బాగ్యారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్‌హాల్లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో ఆరాచక పాలన నడుతుందని, ప్రజాస్వామ్య స్పూర్తి దెబ్బతింటుదని అన్నారు. జిల్లాలో నాలుగు అసెంబ్లీలో బీజేపీ అభ్యర్దులు విజయ బావుటా ఎగరవేస్తారన్నారు. కాషాయ జండా ఎగురుతుందన్నారు. 14న తిరుమలగిరి మండల కేంద్రంలో తుంగతుర్తి నియోజకవర్గ బూత్ స్థాయి కార్యకర్తల సమ్మేళనం జరుగుతుందని ఈకార్యక్రమాన్ని బీజేపీ జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్, బీజేపీ రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటేల రాజేందర్, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి, మాజీ ఎంఎల్ఎ సంకినేని వెంకటేశ్వర్‌రావు, బూర నర్సయ్యగౌడ్, కపిలవాయి దిలీప్‌కుమార్‌లు పాల్గొంటారని చెప్పారు. ఈసమావేశంలో తుంగతుర్తి నియోజకవర్గ బీజేపీ ఇంఛార్జి కడియం రామచంద్రయ్య, అక్కిరాజు, యశ్వంతు, జి. వీరబాబు, పత్తిపాటి విజయ్, మస్తాన్‌రెడ్డి, వై. దీన్‌దయాల ఎం. యాదగిరి, వేల్పుల బంగారుస్వామి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోషణమాస ఉత్సవాలు




**గరిడేపల్లి,సెప్టెంబర్13,మనంన్యూస్:** మండల పరిధిలోని కీతవారిగూడెం, వెలిదండ గ్రామాలలో పోషణ మహోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్ హజరై మాట్లాడుతూ... అంగన్వాడీ సెంటర్ల నిర్వహణ, సెంటర్ పరిధిలో ఆరోగ్యలక్ష్మీ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో పారదర్శకంగా నిర్వహిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాలు నిర్వహించి గర్భిణీ, బాలింతలకు, చిన్నారులకు సరైన పౌష్టికాహారం అందిస్తున్నాయన్నారు. ఐసీడీఎస్ సీడీపీవో విజయలక్ష్మీ మాట్లాడుతూ.... పోషకాహారం లోపం లేకోకుండా సెప్టెంబర్ మొత్తం ప్రాజెక్ట్ పరిధిలోని అన్ని అంగన్వాడీ సెంటర్లలో కార్యక్రమాలు నిర్వహించి ప్రజలలో పోషణలోపం నివారణ కొరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రక్తహీనత లేని సమాజం కోసం సరైన పోషకాహారం తీసుకోవాలని కిషోర బాలికలకు, గర్భిణీ బాలింతలకు, చిన్నారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆదోని పద్మ, బోయిళ్ళ జోజమ్మ, సూపర్‌వైజర్ నాగరాణి, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ రాజేష్, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీ బాలింతలు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికుల మహధర్నా విజయవంతం చేయాలి



**గరిడేపల్లి,సెప్టెంబర్13,మనంన్యూస్:** కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే మహధర్నా పోస్టర్‌ను మండల పరిధిలోని కీతవారిగూడెం అమరవీరుల భవనంలో కల్లుగీత కార్మికులత జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో 5లక్షల మంది కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయని,తాళ్లు ఎక్కే క్రమంలో ప్రమాధం జరిగి వందలాదిమంది చనిపోవడం జరుగుతుందన్నారు. వీరి ప్రమాధ నివారణ చర్యలు తీసుకోవాలని సేఫ్టి మోకులు ఇవ్వాలని, సభ్యులందరికి ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని,బడ్జెట్‌లో గీత కార్మికులకు కేటాయించిన డబ్బులు వెంటనే విడుదల చేయాలని, మునుగోడు ఉప ఎన్నికల మంత్రి కేటీఆర్ ఇచ్చిన హమీలన్ని అమలు చేయాలని తదితర 18డిమాండ్ల పరిష్కారం చేయాలన్నారు. హైదారాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే మహధర్నాకు రాష్ట్ర నలుమూలల నుండి వేలాది మంది గీతకార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మల సైదయ్య, తండ రమేష్, నోములు వెంకన్న, బోల్లెపల్లి శ్రీనివాస్, బోడ సైదులు, యరగాని వెంకటేశ్వర్లు, అంజయ్య, దొంతగాని లక్ష్మయ్య, పెండెం ధనమూర్తి, నర్సింగ్ ఎల్లయ్య, నర్సింగ్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి



**పెన్‌పహాడ్, సెప్టెంబర్13(మనం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగు కృష్ణ అంగన్‌వాడీ ఉద్యోగుల సంఘం యూనియన్ జిల్లా కన్వీనర్ భాస్కరమ్మ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ముందు చేపట్టిన దీక్ష మూడో రోజుకు చేరుకోవడంతో చెవిలో పూలు పెట్టుకొని నిరసన తెలిపారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులంతా దళిత బహుజనులేనని పేర్కొన్నారు. వారికి కనీస వేతనం 26వేలు అమలు చేసి ఈఏఎస్‌ఐతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో లలిత, విజయ, జానిబేగం, మంగమ్మ, వసంత, నిర్మల, జయమ్మ, సుజాత, లక్ష్మీ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# తుంటి ఆపరేషన్ విజయవంతం



**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 13 మనం న్యూస్:** సంక్లిష్టమైన తుంటి శస్త్ర చికిత్సను విజయంతంగా నిర్వహించామని హెల్తీపై ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది. బుధవారం తుంటి శస్త్ర చికిత్స విజయవంతం కావడంతో బాధితుడిని డిశ్చార్జ్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. బాధితుడు జనగాం జిల్లా దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన కడారి నరసింహరెడ్డికి వయోభారంతో పాటు బిపి, షుగర్, థైరాయిడ్ సమస్యలతో దీర్ఘకాలం నుండి తుంటి అరుగుదలతో బాధపడుతు అనేక ఆసుపత్రులను తిరిగిన ఫలితం లేకపోవడంతో హెల్తీపై ఆసుపత్రికి వచ్చారని, ఇక్కడి డాక్టర్‌లు అన్ని పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్సను విజయవంతం చేయడంతో ఎంతో సంతోషంతో కీళ్ల మార్పిడి నిపుణులు డా. హరికష్ణ, డా. విక్రమ్, డా. గిరిధర్‌నాయక్, సిబ్బందికి ఆసుపత్రికి కృతజ్ఞతలు తెలిపారు.